నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

### శక్తిమంతమైన కరెన్సీ

అంతర్జాతీయ పత్రిక ఫోర్బ్స్ ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన కరెన్సీ జాబితాలను జనవరి 17న విడుదల చేసింది. దీనిలో రూపాయల్లో 270.23, డాలర్లలో 3.25 విలువలతో కువైట్ దినార్ మొదటి స్థానంలో నిలిచింది. బహ్రెయిన్ దినార్ (రూ.220.44, డా.2.65) 2, ఒమనీ రియాల్ (రూ.215.84, డా.2.6) 3, జోర్డానియన్ దినార్ (రూ.117.1, డా.1.41) 4, జిబ్రాల్టర్ పౌండ్ (రూ.105.52, డా.1.27) 5, బ్రిటిష్ పౌండ్ (రూ.105.54, డా.1.27) 6, కేమన్ ఐల్యాండ్ డాలర్ (రూ.99.76, డా.1.2) 7, స్విస్ ఫ్రాంక్ (రూ.97.54, డా.1.17) 8, యూరో (రూ.90.89, డా.1.09) 9, అమెరికన్ డాలర్ (రూ.83.1, డా.1) 10వ స్థానాల్లో నిలిచాయి. భారత రూపీ 15వ స్థానంలో నిలిచింది.

# సరైన వ్యూహం.. సివిల్స్ ప్రిలిమ్స్‌లో సఫలం

***దేశంలోని అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌తో పాటు 21 సర్వీసుల్లో నియామకానికి యూపీఎస్సీ 2024 సంవత్సరానికి 1056 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. పరీక్ష ప్రక్రియలో మొదటి మెట్టు ప్రిలిమినరీ పరీక్ష దాటడం. ఈ పరీక్ష మే 26న జరగనుంది. ఇప్పటికే అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌ను మొదలుపెట్టి ఉంటారు. ఈ పరీక్షలో నెగ్గడం కొంత జటిలమే. ఎందుకంటే సంవత్సరాల తరబడి పరీక్షకు ప్రిపేరవుతున్న చాలామంది ప్రిలిమ్స్ పాస్ కాలేకపోతున్నారు. అంతేకాకుండా ఐఏఎస్ కాకుండా ఇతర సర్వీసులు వచ్చిన వాళ్లు కూడా ప్రయత్నించినప్పుడు ఒక్కోసారి ప్రిలిమ్స్ గట్టెక్కలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రిలిమినరీ పరీక్ష కోసం వ్యూహాత్మక ప్రిపరేషన్ అవసరం. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుంచి యూపీఎస్సీ ఎలాంటి ప్రమాణాలు కోరుతుందో పరిశీలిద్దాం.***

- డిగ్రీ స్థాయిలో వివిధ విషయాల పరిజ్ఞానంతో పాటు ఆ పరిజ్ఞానాన్ని ఉపయోగించే నైపుణ్యాలు అవసరం.
- ప్రజాసేవకు అవసరమైన మౌలిక విశ్లేషణాత్మక సామర్థ్యం ఉండటం
- సివిల్ సర్వీసెస్‌కి అవసరమైన నిబద్ధత ఉండటం
- పై సైద్ధాంతిక లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రశ్నపత్రాలను రూపొందిస్తారు.
- అభ్యర్థి ప్రాథమిక పరిజ్ఞానాన్ని పరీక్షించేందుకు వర్తమాన అంశాలపై ఉన్న అవగాహనను తెలుసుకునే విధంగా ప్రశ్నపత్రాలుంటాయి.
- జాతీయ, అంతర్జాతీయ అంశాల్లో అభ్యర్థికి ఉన్న ఆసక్తి, వివిధ సమస్యలు వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యల పట్ల స్పందనను కూడా పరిశీలిస్తారు.
- ప్రజాసేవ కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు, వాటి అమలుపై కూడా ప్రశ్నలుంటాయి.
- అభ్యర్థి తార్కిక జ్ఞానాన్ని, విశ్లేషణ సామర్థ్యాన్ని తెలుసుకునేవిధంగా ప్రశ్నపత్రం ఉంటుంది.
- ఈ నైపుణ్యాలు భవిష్యత్తులో అభ్యర్థి పనితీరును ప్రభావితం చేస్తాయి.
- సివిల్ సర్వీస్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. జనరల్ స్టడీస్ పేపర్- 1, జనరల్ స్టడీస్ పేపర్- 2. ప్రతి పేపరుకు 200 మార్కులుంటాయి.
- పేపర్- 1లో 100 ప్రశ్నలు, ప్రతి సరైన సమాధానానికి 2 మార్కులు.
- పేపర్- 2లో 80 ప్రశ్నలు, ప్రతి ప్రశ్నకు రెండున్నర మార్కులు. మొత్తం 200 మార్కులు. దీనిలో ప్రతి తప్పు సమాధానానికి 0.33 మార్కులు తగ్గిస్తారు. దీనిలో 33 శాతం మార్కులు సాధిస్తే సరిపోతుంది. అంటే 200 మార్కులకు 67 మార్కులు సంపాదించాలి. ఈ కటాఫ్‌ని సాధిస్తే పేపర్- 1ను పరిశీలిస్తారు. ఫైనల్‌గా పేపర్- 1లో పొందిన అత్యధిక మార్కులను దృష్టిలో పెట్టుకుని దాని ఆధారంగా మెరిట్ లిస్టును రూపొందిస్తారు. 2022 ప్రిలిమినరీ పరీక్ష పాసైన కేటగిరీలవారీగా పొందిన మార్కులను చూస్తే..

| జనరల్ | ఈడబ్ల్యూఎస్ | ఓబీసీ | ఎస్సీ | ఎస్టీ | పీడబ్ల్యూబీడీ-1 | పీడబ్ల్యూబీడీ-2 | పీడబ్ల్యూబీడీ-3 | పీడబ్ల్యూబీడీ-5 |
|---|---|---|---|---|---|---|---|---|
| 88.22 | 88.83 | 87.54 | 74.08 | 69.35 | 49.84 | 58.59 | 40.40 | 41.76 |

- రిజర్వేషన్ల ప్రకారంగా సాధించాల్సిన మార్కులను గమనించవచ్చు. దీన్ని బట్టి ప్రిలిమ్స్ ప్రిపరేషన్‌లో పేపర్- 1లో 100 ప్రశ్నలకు 40 నుంచి 45 కచ్చితమైన జవాబులు రాసేలా ప్రణాళిక వేసుకోవాలి. ఇంకో 15 ప్రశ్నలను సరిగా ఊహిం చి రాసే నైపుణ్యాన్ని సంపాదించాలి. గత ప్రశ్నపత్రాలను ఒకటి కంటే ఎక్కువసార్లు సాధన చేయడం వల్ల ఈ నైపుణ్యం సాధించవచ్చు.
- ప్రశ్నపత్రంలో కచ్చితంగా సమాధానం తెలిసిన ప్రశ్నలకు ముందుగా ఆన్సర్ చేయాలి. ఆ తర్వాత కొంతవరకు తెలిసిన ప్రశ్నలేవో, ఊహించగలిగిన ప్రశ్నలేవో, తెలియని ప్రశ్నలేవో ప్రత్యేకంగా గుర్తించి ముందుగా కొంత తెలిసిన ప్రశ్నలు, తర్వాత ఊహించగలిగిన ప్రశ్నలను ఆన్సర్ చేయాలి. ఈ విధంగా చేస్తే పరీక్షలో సమయం వృథా కాదు. ఇలా మోడల్ ప్రశ్నపత్రాలు, పాత ప్రశ్నపత్రాలతో వీలైనన్ని సార్లు సాధన చేయాలి.
- పేపర్- 2 విషయానికి వస్తే కింది అంశాల నుంచి 80 ప్రశ్నలు వస్తాయి. మార్కులు 200. సమయం 2 గంటలు.

1) కాంప్రహెన్షన్
2) ఇంటర్ పర్సనల్ స్కిల్స్, కమ్యునికేషన్ స్కిల్స్
3) లాజికల్ రీజనింగ్, అనలిటికల్ ఎబిలిటీ
4) డెసిషన్ మేకింగ్ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్
5) జనరల్ మెంటల్ ఎబిలిటీ
6) బేసిక్ న్యూమరసీ
7) డేటా ఇంటర్‌ప్రిటేషన్

- పై అంశాలపై ఏదైనా ఒక ప్రామాణికమైన పుస్తకాన్ని ఎంచుకుని నిరంతరం సాధన చేయాలి. కొన్ని సంవత్సరాల నుంచి ఈ పేపర్ కొంచెం క్లిష్టంగా మారింది. కాబట్టి ప్రిపరేషన్‌లో 25 శాతం సమయం ఈ పేపర్ కోసం పై అంశాలన్నింటిని క్రమశిక్షణతో సాధన చేయాలి. ముఖ్యంగా గణిత నేపథ్యం లేని వారు ఆ అంశాలపై ప్రాథమిక నైపుణ్యాలను తెలుసుకోవాలి. నిర్లక్ష్యం చేయకూడదు. ఎందుకంటే గణిత సూత్రాల ఆధారంగా ఉండే ప్రశ్నలకు జవాబులు రాయడానికి నిరంతర సాధన సరైన మార్గం.




**డా. నామోజు బాలాచారి**
కార్యదర్శి
తెలంగాణ సాహిత్య అకాడమీ,
తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్
పూర్వ డైరెక్టర్



*మొదటి పేజీ తరువాయి*

**ఐఎఫ్ఎస్-2024**

ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్ (ఐఎఫ్ఎస్)-2024 నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది.

**మొత్తం ఖాళీలు:** 150

**అర్హతలు:** డిగ్రీ (యానిమల్ హస్బెండరీ అండ్ వెటర్నరీ సైన్స్, బాటనీ, కెమిస్ట్రీ, జియాలజీ, మ్యాథ్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, జువాలజీ) లేదా డిగ్రీ (అగ్రికల్చర్, ఫారెస్ట్రీ లేదా ఇంజినీరింగ్) లేదా తత్సమాన అర్హత కలిగి ఉండాలి. ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసేవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయస్సు:** 2024, ఆగస్టు 1 నాటికి 21-32 ఏండ్ల మధ్య ఉండాలి.

- ప్రిలిమినరీ, మెయిన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు.

**నోట్:** దీనికి కూడా సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష పాస్ కావాలి. మెయిన్స్ మాత్రం వేరుగా నిర్వహిస్తారు. పూర్తి వివరాలు యూపీఎస్సీ వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

## ఆర్మీలో అగ్నివీర్ పోస్టులు

*సికింద్రాబాద్‌లోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ 2024-25 సంవత్సరానికి అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్ నోటిఫికేషన్ విడుదల చేసింది.*

**పోస్టులు/కేటగిరీలు**

- అగ్నివీర్ జనరల్ డ్యూటీ (ఆల్ ఆర్మ్స్)
- అగ్నివీర్ టెక్నికల్ (ఆల్ ఆర్మ్స్)
- అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/ స్టోర్ కీపర్ టెక్నికల్
- అగ్నివీర్ ట్రేడ్స్‌మ్యాన్

**అర్హతలు**

- అగ్నివీర్ జనరల్ డ్యూటీ పోస్టు – కనీసం 45 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణత

**నోట్:** లైట్ మోటార్ వెహికిల్ (ఎల్ఎంవీ) డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి డ్రైవర్ రిక్రూట్‌మెంట్ పోస్టులకు ప్రాధాన్యం ఇస్తారు.

- అగ్నివీర్ టెక్నికల్- ఇంటర్ (ఎంపీసీ)తోపాటు ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ప్రతి సబ్జెక్టులో కనీసం 40 శాతం మార్కులు తప్పనిసరి. ఓవరాల్‌గా కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత లేదా కనీసం 50 శాతం మార్కులతో పదోతరగతితోపాటు రెండేండ్ల ఐటీఐ టెక్నికల్ ట్రెయినింగ్ లేదా పాలిటెక్నిక్‌లో మెకానికల్, మెకానిక్ డీజిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, సర్వేయర్, ఐటీ, ఈఈ, ఆటోమొబైల్, సీఎస్ తదితర బ్రాంచీల్లో ఉత్తీర్ణులై ఉండాలి.
- అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్- కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్ (సైన్స్ లేదా ఆర్ట్స్/ కామర్స్) ఉత్తీర్ణత దీంతోపాటు ఇంగ్లిష్, మ్యాథ్స్/అకౌంట్స్, బుక్ కీపింగ్‌లో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత తప్పనిసరి.
- అగ్నివీర్ ట్రేడ్స్‌మ్యాన్ (పదోతరగతి) – పదోతరగతి ఉత్తీర్ణత
- అగ్నివీర్ ట్రేడ్స్‌మ్యాన్ (8వ తరగతి)- 8వ తరగతి ఉత్తీర్ణత
- **వయస్సు:** 2003, అక్టోబర్ 1 నుంచి 2007, ఏప్రిల్ 1 మధ్య జన్మించి ఉండాలి.

**శారీరక ప్రమాణాలు**

**ఎత్తు**

- అగ్నివీర్ (జీడీ/ట్రేడ్స్‌మ్యాన్)-166 సెం.మీ
- అగ్నివీర్ టెక్నికల్-165 సెం.మీ.
- అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్- 162 సెం.మీ

**ఛాతీ:** గాలి పీల్చినప్పుడు 5 సెం.మీ వ్యాకోచంతో 77 సెం.మీ ఉండాలి.

**నోట్:** ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి

**ఎంపిక విధానం**

- ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), రిక్రూట్‌మెంట్ ర్యాలీ (ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్/ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్), మెడికల్ టెస్ట్‌లు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

**నోట్:** రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** మార్చి 22
**ఆన్‌లైన్ టెస్ట్‌లు:** ఏప్రిల్ 22 నుంచి
**వెబ్‌సైట్:** https://joinindianarmy.nic.in/Authentication.aspx